# మేడ్చల్.. ప్రగతిలో హల్‌చల్

- నాడు వెనుకబడ్డ ఊరు.. నేడు అభివృద్ధికి మారుపేరు
- తొమ్మిదేండ్లలో ప్రాంత రూపరేఖలు మార్చిన సర్కారు
- 4,006 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు

మేడ్చల్ ఒకప్పుడు చిన్న ఊరు.. ప్లాట్ కొందామన్నా అంత దూరం ఎందుకని ప్రజలు వెనక్కి తగ్గిన సందర్భం.. హైదరాబాద్ ప్రజలకు అది ఒక డంపింగ్ కేంద్రం.. చెరువులన్నీ కాలుష్యంతో కంపుకొట్టిన ప్రాంతం.. ఇక్కడ కూడా ప్రజలు జీవిస్తారా అనేంత దుర్భరం.. ఉమ్మడి పాలకుల పట్టింపు లేక మేడ్చల్‌లో జీవించ డమే నరకంగా భావించిన ప్రజానీకం.. నేడు అక్కడ గజం స్థలం సుమారు లక్ష.. ఎడ్యుకేషన్ హబ్.. ఐటీ హబ్.. ఇండస్ట్రీయల్ హబ్, అధునాతన వసతులు.. కొత్తరూపు సంతరించుకున్న జవ హర్‌నగర్ డంపింగ్ యార్డ్.. పరిశుభ్రంగా చెరువులు, వాటికి బండ్‌లు.. ఇలా స్వరాష్ట్రంలో మేడ్చల్ రూపురేఖలే మారిపో యాయి. పదేండ్లలో అభివృద్ధిలో మేడ్చల్ హల్‌చల్ చేస్తున్నది.

ఆధునిక హంగులు, సకల సౌకర్యాలతో నిర్మితమైన మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్ భవన సముదాయం

మేడ్చల్, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి పాలనలో చిన్న ఊరును తలపించిన మేడ్చల్.. స్వరాష్ట్రంలో పదేండ్లలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది. ఇండస్ట్రీయల్ కారిడార్‌గా, ఐటీ, ఎడ్యుకేషన్ హబ్‌గా ప్రగతి పరుగులు పెట్టింది. హెచ్ఎండీఏ పరిధిలోని మేడ్చల్.. సీఎం కేసీఆర్ చొరవతో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాగా ఏర్పాటైంది. వేల కోట్ల నిధులతో జరిగిన అభివృద్ధి పనులతో ఆ ప్రాంత రూపురేఖలే మారిపోయాయి. ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడ్డాయి. నియోజకవర్గంలో రూ.4,006 కోట్లతో అనేక అభివృద్ధి పనులు జరిగాయి. జవహర్‌నగర్ డంపింగ్‌యార్డ్ కొత్త రూపు సంతరించుకున్నది. అక్కడ దుర్వాసన రాకుండా ఎప్పటికప్పుడు చెత్త రిసైక్లింగ్ చేస్తున్నారు. ఇక్కడ చెత్తతో కరెంట్ తయారుచేస్తున్నారు. రూ.1500 కోట్లతో విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుచేశారు. ఆ ప్రాంతంలో గాలి, నీరు కలుషితం కాకుండా రూ.144 కోట్లతో చర్యలు చేపట్టారు. ఎనిమిది చెరువుల్లో రూ.200 కోట్లతో నీటి కాలుష్య నివారణ పనులు శరవేగంగా సాగుతున్నాయి.

**వరద కాలువ నిర్మాణానికి రూ.1,100 కోట్లు**

దమ్మాయిగూడ, జవహర్‌నగర్, ఘట్‌కేసర్, నాగారం మున్సిపాలిటీల్లో జాతీయ రహదారుల లింక్ రోడ్ల అనుసంధానం, వరద నీటికాలువల నిర్మాణానికి రూ.1,100 కోట్ల పనులు జరుగుతున్నాయి. పీర్జాదిగూడ, బోడుప్పల్ కార్పొరేషన్ల పరిధిలో శాశ్వత వరదనీటి సమస్య పరిష్కారానికి రూ.110 కోట్లతో చేపట్టిన పనులు చివరిదశకు చేరాయి. మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటి సరఫరాకు ఔటర్‌లోపలి గ్రామాలకు రూ. 200 కోట్లను వెచ్చించారు. రూ.400 కోట్లతో కొంపల్లిలో గేట్‌వే ఐటీ పార్క్ ఏర్పాటుకు భూమి పూజ చేసి టెండర్లను ఆహ్వానించారు. రూ.40 కోట్లతో మిషన్ కాకతీయ పథకంలో చెరువులు అభివృద్ధి చేశారు. రూ.183 కోట్ల నిధులతో పారిశ్రామివాడల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. శామీర్‌పేట్ మండలం అంతాయిపల్లిలో రూ.50 కోట్లతో సమీకృత కలెక్టరేట్ భవనాన్ని నిర్మించారు. ప్రజలకు పరిపాలనను అందుబాటులోకి తెచ్చారు. సీఎం కేసీఆర్ దత్తత గ్రామాలను రూ.69 కోట్ల నిధులతో అభివృద్ధి చేశారు. రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లను నిర్మించారు. కాళేశ్వరం జలాలతో జిల్లాలోని చెరువులను నింపారు. తద్వారా సుమారు 10వేల ఎకరాలకు సాగు నీరు అందుతున్నది. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మల్లారెడ్డి చొరవతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో సాగుతున్నది.

### అన్నిగ్రామాల్లో మౌలిక వసతులు

మున్సిపాలిటీ నిధులతో వైకుంఠ ధామాలు, పార్కులు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీరోడ్లు, నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాలను కల్పించారు. ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులతో ప్రజలకు అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపట్టారు. నియోజకవర్గంలోని జవహర్ నగర్, బొడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్లు కాగా, మేడ్చల్, గుండ్ల పోచంపల్లి, తూకుంట, దమ్మాయి గూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీలు, మరో 61 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మున్సిపాలిటీలతోపాటు గ్రామపంచాయతీల్లో ప్రజలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలకు ఎమ్మెల్యే మల్లారెడ్డి నిధులు మంజూరు చేశారు. మౌలిక సదుపాయాలను కల్పించారు. అభివృద్ధితోపాటు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు.

# ఉద్ధండాపూర్.. కరువు పరార్

హైదరాబాద్-బెంగళూరు హైవేపై ఉన్న చిన్న పట్టణం జడ్చర్ల.. రవాణా సౌకర్యం ఉన్నా కనీస వసతులు ఘోరం. ప్రతీ పనికి జిల్లా కేంద్రం మహబూబ్‌నగర్ రావాల్సిన దైన్యం. కరువు విలయతాండవం. వలసలు నిత్యకృత్యం. చెరువులు ఉన్నా నీళ్లు లేని కరువుకాటకం.. నాటి ఉమ్మడి పాలకులు పట్టించుకోకపోవడంతో ఇలా అన్నిచోట్లా జడ్చర్ల మున్సిపాలిటీ వెనుకబాటుకు గురైంది. స్వరాష్ట్రంలో పదేండ్ల కేసీఆర్ పాలనలో జడ్చర్ల పరిస్థితి పూర్తిగా మారింది.

మిషన్ భగీరథతో చెరువులు బాగుపడ్డాయి. దుందుభి వాగుపై చెక్ డ్యాంలతో వేసవిలోనూ నీళ్లు దుంకుతున్నాయి. ఉద్ధండాపూర్ రిజర్వాయర్‌తో భూములన్నీ పచ్చని మాగాణాలు కాబోతున్నాయి. దవాఖానలు, కార్యాలయాలు, డబుల్‌బెడ్రూమ్ ఇండ్లు ఇలా సకల వసతులతో జడ్చర్ల రూపురేఖలే పూర్తిగా మారిపోయాయి. కరువు ఛాయలు కనిపించకుండాపోయాయి. నాటి జడ్చర్లకు నేటి జడ్చర్లకు పోలికే లేదు. అంతలా అభివృద్ధి చెందింది జడ్చర్ల.

- సీఎం కేసీఆర్ సంకల్పంతో రిజర్వాయర్ నిర్మాణం
- లక్షా 50 వేల ఎకరాలు సాగులోకి
- 30 కోట్లతో వంద పడకల దవాఖాన ఏర్పాటు
- 300 కోట్లకుపైగా నిధులతో ప్రగతి పథంలో జడ్చర్ల మున్సిపాల్టీ

ఉద్ధండాపూర్ రిజర్వాయర్‌లో భాగంగా నిర్మిస్తున్న టన్నెల్

జడ్చర్ల, మార్చి 17: పదేండ్ల కేసీఆర్ పాలనలో జడ్చర్ల మున్సిపాలిటీ అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించింది. నాడు కరువుకు నెలవైన ఈ ప్రాంతం.. నేడు బంగారు పంటల మాగాణం అయింది. వేసవిలోనూ చెరువులు అలుగు దుంకుతున్నాయి. జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు పురోభివృద్ధిలో పయణిస్తున్నాయి. జడ్చర్ల మండలంలో పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉద్దండాపూర్ సమీపంలో 16 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణంలో ఉన్నది. యితే 1.50 లక్షల ఎకరాలు సాగులోకి రానున్నాయి. రూ.100 కోట్లతో మిషన్ కాకతీయ కింద చెరువులను పునరుద్ధరించారు. కట్టలను పటిష్టం చేయడంతో నీటినిల్వ సామర్థ్యం పెరిగింది. మిడ్జిల్ మండలానికి ఎంజీకేఎల్ కాలువలతో సాగునీటిని అందిస్తుండటంతో పంటలసాగు పెరిగింది. నియోజకవర్గంలోని దుందుభి వాగుపై రూ.30 కోట్లతో చెక్‌డ్యాంలు నిర్మించారు. నల్ల చెరువును రూ4 కోట్లతో, నల్లకుంటను రూ.2 కోట్లతో మినీ ట్యాంక్‌బండ్లుగా మార్చారు. పుష్కరఘాట్లు, వినాయక ఘాట్, బోటింగ్, పార్కులు ఏర్పాటు చేశారు.

**300 కోట్ల మున్సిపాలిటీ అభివృద్ధి**

స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దాదాపు రూ.300కోట్లకుపైగా నిధులతో జడ్చర్ల మున్సిపాలిటీని అభివృద్ధి చేశారు. రూ.2 కోట్లతో అంబేద్కర్ కళాభవన్, రూ.2 కోట్లతో తాసీల్దార్ కార్యాలయం, భూసార పరీక్ష కేంద్ర భవనం, గిరిజన బాలికలకు గిరిజన వసతి గృహం భవనాలు నిర్మించారు. నియోజకవర్గంలో రూ.250-300 కోట్లతో గ్రామాలకు బీటీ, సీసీరోడ్లు వేశారు. దాదాపు రూ.6.40 కోట్లతో 32 రైతు వేదికలను నిర్మించారు. రూ.109 కోట్లతో ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చారు. జడ్చర్లలో రూ.30 కోట్లతో 100 పడకల దవాఖాన నిర్మించారు. బాలానగర్‌లో 30 పడకల దవాఖాన నిర్మించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందుతున్నది. పల్లెప్రగతి, పట్టణ ప్రగతితో పల్లెలు, పట్టణాలు సుందరంగా తయారయ్యాయి. ప్రతి గ్రామ పంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాయ్యాయి. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వికలాంగులకు సీఎన్ఆర్ ఫౌండేషన్ ద్వారా త్రిచక్రవాహనాలను అందజేశారు. నియోజకవర్గంలో రూ.100 కోట్లకుపైగా నిధులతో దాదాపు 2 వేల డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించారు. వాటిని అర్హులైన పేదలకు అందించారు. జడ్చర్లలో మినీస్టేడియాన్ని అభివృద్ధి చేశారు. మార్నింగ్ వాకర్ల కోసం వాకింగ్ ట్రాక్‌తోపాటు ఇండోర్ క్రీడలకు ఇండోర్ స్టేడియం నిర్మించారు. క్రీడాకారులకు ప్రాక్టీస్‌కు అనువుగా మారింది.

## లోకం పోకడ

### రిలయన్స్ ఫౌండేషన్ సేవలు రద్దు

హైదరాబాద్, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని సర్కారీ స్కూళ్లలో రిలయన్స్ ఫౌండేషన్ సేవలను పాఠశాల విద్యాశాఖ రద్దు చేసింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులిచ్చింది. పలు ఆరోపణలు, తప్పుడు వ్యవహారాలు వస్తున్న కారణంగా ఈ నిర్ణయం తీసుకొన్నట్టు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2023-24 విద్యాసంవత్సరానికి రాష్ట్రంలోని జిల్లా పరిషత్తు, ప్రభుత్వ పాఠశాలల్లో సీఎస్సార్ ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టేందుకు పాఠశాల విద్యాశాఖ.. రిలయన్స్ ఫౌండేషన్‌కు అనుమతినిచ్చింది. ఉచిత ఇంటర్నెట్ తరగతులు, యోగా, ఖోఖో, ఫుట్‌బాల్ శిక్షణ, ఇంగ్లిష్ తరగతులు, కంప్యూటర్లు కమకూర్చడం వంటి కార్యక్రమాల నిర్వహణకు ఇచ్చిన అనుమతిని తాజాగా ఉపసంహరించారు.

## వర్షకాలం

| | గరిష్ఠం | కనిష్ఠం |
|---|---|---|
| ఆదిలాబాద్ | 38.7°c | 19.7°c |
| నల్లగొండ | 37.4°c | 22.8°c |
| రంగారెడ్డి | 36.7°c | 18.2°c |
| మహబూబ్‌నగర్ | 34.9°c | 21.0°c |
| మెదక్ | 34.5°c | 19.8°c |
| నిజామాబాద్ | 34.4 °c | 22.5°c |
| ఖమ్మం | 34.0°c | 23.0°c |
| హైదరాబాద్ | 33.3°c | 22.5°c |
| కరీంనగర్ | 33.0°c | 23.0°c |
| వరంగల్ | 33.0°c | 23.0°c |

## నిపుణ

విద్య, ఉద్యోగ సమాచారం

### ఎన్ఐటీటీటీఆర్‌లో..

**చండీగఢ్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ (ఎన్ఐటీటీటీఆర్) కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.**

- ఖాళీలు: 11
- పోస్టులు: జూనియర్ సిస్టమ్ ఇంజినీర్, అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్ ప్రొడక్షన్ అసిస్టెంట్, పర్సనల్ అసిస్టెంట్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్
- అర్హత: పోస్టును బట్టి పదోతరగతి, సంబంధిత విభాగంలో డిప్లోమా, బీఈ, బీటెక్ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
- ఎంపిక: స్క్రీనింగ్ టెస్ట్, రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ ద్వారా
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరి తేదీ: నవంబర్ 17
- వెబ్‌సైట్: http://www.nitttrchd.ac.in/

### పాలక్కడ్ ఐఐటీలో..

**కేరళలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాలక్కడ్ కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.**

- మొత్తం ఖాళీలు: 22
- పోస్టులు: జూనియర్ టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ సూపరింటెండెంట్, హార్టికల్చర్ అసిస్టెంట్, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్
- అర్హత: పదోతరగతి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 3
- వెబ్‌సైట్: https://iitpkd.ac.in/

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ ట్రై మెథడ్స్, జనరల్ స్టడీస్, కరెంట్ అఫైర్స్ మెటీరియల్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# కాంట్రాక్ట్ లెక్చరర్లకు ఊరట

- క్రమబద్ధీకరణపై స్టేకు హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్, అక్టోబర్ 17, (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణను నిలిపివేసేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇప్పటికే ప్రక్రియ మొదలైనందున ప్రస్తుత దశలో స్టే విధించలేమని ప్రకటించింది. అయితే, ఈ నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టంచేసింది. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల చట్టంలో సెక్షన్ 10ఏని చేర్చుతూ జారీ అయిన జీవో 18కు వ్యతిరేకంగా 16 మంది దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. పిటిషనర్ల తరపు న్యాయవాది వాదన వినిపిస్తూ.. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్, వృత్తివిద్య కాలేజీల్లోని 5 వేల మందికిపైగా కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించాలన్న నిర్ణయం వల్ల అన్ని అర్హతలున్న నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. దీన్ని అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ తీవ్రంగా తప్పుపట్టారు. తదుపరి విచారణను మూడు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

## విద్యా - ఉద్యోగ సమాచారం

### నేటి నుంచి అసిస్టెంట్ ఇంజినీర్ పరీక్షలు

హైదరాబాద్, అక్టోబర్ 17(నమస్తే తెలంగాణ): అసిస్టెంట్ ఇంజినీర్స్ (ఏఈ), టెక్నికల్ ఆఫీసర్ (టీవో), జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (జేటీవో) పరీక్షల నిర్వహణకు టీఎస్‌పీఎస్సీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పరీక్షలను ఈ నెల 18, 19, 20 తేదీల్లో వరుసగా ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సీబీఆర్‌టీ పద్ధతిలో నిర్వహించనున్నది. 20న జరగాల్సిన మెకానికల్ ఇంజినీర్ పరీక్షను 26కు వాయిదా వేసినట్టు టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ అనితా రామచంద్రన్ తెలిపారు. పరీక్షలకు 45 నిమిషాల ముందు వరకు www.tspsc.gov.in వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

### డీఎస్సీ ఆన్‌లైన్ మెటీరియల్‌కు నేడే తుది గడువు

హైదరాబాద్, అక్టోబర్ 17(నమస్తే తెలంగాణ): డీఎస్సీ ఆన్‌లైన్ మెటీరియల్, వీడియోలు, టెస్ట్, గ్రాండ్ టెస్టులు పొందే దరఖాస్తుల గడువు బుధవారం ముగియనున్నది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు tsbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు చేసుకోవాలని టీఎస్‌బీసీ ఎంప్లాయిబిలిటీ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ సెంటర్ సూచించింది. వివరాలకు 040-27077929, 7780359322 నంబర్లను సంప్రదించాలని కోరింది.

### నవంబర్ 30న సెలవు

**పోలింగ్ నేపథ్యంలో ప్రభుత్వ ఉత్తర్వులు**

హైదరాబాద్, అక్టోబరు 17 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజు నవంబర్ 30న సాధారణ సెలవుగా ప్రకటిస్తూ మంగళవారం సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని కార్యాలయాలకు ఈ సెలవు వర్తిస్తుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలుగా ఉన్న విద్యాసంస్థలకు, కార్యాలయాలకు, సంస్థలకు డిసెంబర్ 3న సెలవు ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### నవంబర్ 1 నుంచి ఫార్మా డీ తరగతులు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ) : జేఎన్‌టీయూ ఫార్మా- డీ కాలేజీల్లో నవంబర్ 1 నుంచి తరగతులు ప్రారంభించనున్నారు. మొత్తం 200 పని దినాలు ఉండేవిధంగా ఈ ఏడాదికి విద్యాక్యాలెండర్‌ను జేఎన్‌టీయూ రూపొందించింది. వచ్చే ఏడాది సెప్టెంబర్ 4 నుంచి 20 వరకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తామని వర్సిటీ అధికారులు తెలిపారు. వేసవి సెలవులు మే 15 నుంచి 25 వరకే ఉంటాయని వివరించారు.

# నేడు జడ్చర్ల, మేడ్చల్‌కు సీఎం కేసీఆర్

- బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభల్లో ప్రసంగం
- భారీగా జనసమీకరణకు పార్టీ శ్రేణుల కసరత్తు
- ఏర్పాట్లు పర్యవేక్షించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

మేడ్చల్‌లో బుధవారం జరుగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి మల్లారెడ్డి, ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజు తదితరులు

హైదరాబాద్/మహబూబ్‌నగర్/మేడ్చల్, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ బుధవారం మహబూబ్‌నగర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో పర్యటించనున్నారు. తొలుత జడ్చర్ల తర్వాత మేడ్చల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభల్లో కేసీఆర్ పాల్గొని ప్రసంగిస్తున్నారు. ఇటీవలి బహిరంగ సభల్లో సీఎం కేసీఆర్ చేసిన ప్రసంగాలు విస్తృతంగా జనబాహుళ్యంలోకి వెళ్లాయి. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలపై ప్రజల్లో అమితాసక్తి, ఆమోదం వ్యక్తం అవుతున్న నేపథ్యంలో బుధవారం నిర్వహించే సభల విజయవంతానికి జడ్చర్ల ఎమ్మెల్యే సీ లక్ష్మారెడ్డి, మేడ్చల్‌లో మంత్రి చామకూర మల్లారెడ్డి విస్తృత ఏర్పాట్లు చేశారు. జడ్చర్ల పట్టణంలోని గంగాపూర్ రోడ్డు శివాలయం సమీపంలో నిర్వహించే సభకు బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశాయి. సభా ఏర్పాట్లను మంగళవారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పర్యవేక్షించారు. పోలీసులు బందోబస్తు చేపట్టారు. మేడ్చల్‌లోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 15 ఎకరాల్లో సభకు ఏర్పాట్లు చేశారు. సభ ప్రాంగణం సీఎం కేసీఆర్, మంత్రి మల్లారెడ్డి ఫ్లెక్సీలు పెట్టారు. సభకు వచ్చే ప్రజలకు అన్ని వసతులు కల్పించారు. సభ ఏర్పాట్లను మంత్రి చామకూర మల్లారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజు పరిశీలించారు.

# విద్యార్థులకు 'ఎన్నికల' తాయిలం

- ఫెలోషిప్‌ను పెంచిన కేంద్రం
- ఈ ఏడాది జనవరి 1 నుంచి అమలు : యూజీసీ

**ఫెలోషిప్ పెంపుదల వివరాలిలా..**

| ఫెలోషిప్ | | ప్రస్తుతం (నెలకు) | పెంచిన మొత్తం (నెలకు) |
|---|---|---|---|
| జూనియర్ రిసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) | | 31,000 | 37,000 |
| సీనియర్ రిసెర్చ్ ఫెలో (ఎస్ఆర్ఎఫ్) | | 35,000 | 42,000 |
| **సావిత్రిబాయి పూలే ఫెలోషిప్** | | | |
| (ఒక అమ్మాయి ఉన్న కుటుంబాలకు) జేఆర్ఎఫ్ | | 31,000 | 37,000 |
| సావిత్రిబాయి పూలే ఎస్ఆర్ఎఫ్ | | 35,000 | 42,000 |
| **డాక్టర్ డీఎస్ కొఠారి డాక్టోరల్ ఫెలోషిప్ పెంపుదల** | | | |
| హయ్యర్‌పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ | | 54,000 | 67,000 |
| పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ | మొదటి సంవత్సరం | 47,000 | 58,000 |
| | రెండో సంవత్సరం | 49,000 | 61,000 |
| | మూడో సంవత్సరం | 54,000 | 67,000 |
| పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ (మహిళ) | మొదటి సంవత్సరం | 47,000 | 58,000 |
| ఎస్సీ, ఎస్టీ, డాక్టర్ రాధాకృష్ణన్ | రెండో సంవత్సరం | 49,000 | 61,000 |
| ఫెలోషిప్‌ల వారికి | మూడో సంవత్సరం | 54,000 | 67,000 |

హైదరాబాద్, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ): ముంచుకొస్తున్న ఎన్నికల దృష్ట్యా విద్యార్థులను మచ్చిక చేసుకోవడమే లక్ష్యంగా కేంద్రం తాయిలాలు ప్రకటించింది. పరిశోధక విద్యార్థుల్లో అసంతృప్తిని తగ్గించేందుకు వారికి అందించే ఫెలోషిప్ మొత్తాన్ని గణనీయంగా పెంచింది. జూనియర్ రిసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్), సీనియర్ రిసెర్చ్ ఫెలో (ఎస్ఆర్ఎఫ్) వంటి ఫెలోషిప్ మొత్తాన్ని పెంచుతున్నట్టు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) అధికారికంగా ప్రకటించింది. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటం, ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందునే కేంద్రం ఈ నిర్ణయం తీసుకొన్నదని వాదనలున్నాయి. కేంద్రంలోని మోదీ సర్కార్ వైఖరి పట్ల విద్యార్థులు, ప్రత్యేకించి వర్సిటీల్లోని విద్యార్థులు అసంతృప్తిగా ఉన్నారు. మోదీ ప్రభుత్వం కొలువుదీరిన ప్పటి నుంచి ఫెలోషిప్‌లను పూర్తిగా విస్మరించింది. దీంతో పీహెచ్‌డీ అడ్మిషన్లు అటకెక్కాయి. యూజీసీ.. నెట్ పరీక్షలను నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించింది. దీంతో పరిశోధక విద్యార్థులంతా మోదీకి వ్యతిరేకమయ్యారు. ఈ అసంతృప్త జ్వాలాలను తగ్గించడంలో భాగంగా యూజీసీ నెల వారీగా అందజేసే ఫెలోషిప్ మొత్తాన్ని పెంచింది. అయితే పెంచిన ఫెలోషిప్ మొత్తం 2023 జనవరి 1 నుంచి అమలులో ఉంటుందని యూజీసీ ప్రకటించింది. అంటే ఎనిమిది నెలలు ఆలస్యంగా పెంపు ప్రకటన చేసింది. దీంతో ఈ ఎనిమిది నెలల్లో చేరిన వారికి పెంచిన మొత్తం అందుతుందా లేదా అన్నది అనుమానంగానే మిగిలి ఉన్నది.


**దక్షిణ మధ్య రైల్వే**

దమ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఓపెన్ ఇ-టెండరు ప్రకటన నం. DRM/Works/BZA/27/2023 dt.17.10.2023**

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ప్రతిదానికి ఎదురుగా తెలిపిన తేదీన 15-00 గంటల వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

**1. టెండరు నం. E-26-సౌత్-BZA-2023** **పని పేరు:** ABS స్కీమ్ క్రింద OGL మరియు SKM స్టేషన్ బిల్డింగ్స్ ఫకేడ్స్ మరియు సర్క్యులేటింగ్ ఏరియాకు ప్రతిపాదిత అభివృద్ధి (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ID:11.06.53.23.1.55.023 ఆఫ్ 2023-24). **పూర్తి చేయు కాలము:** 09(తొమ్మిది) నెలలు. **టెండరు విలువ:** రూ. 31506349/-, **బయానా:** రూ. 307500/-, **ముగింపు తేది:** 31-10-2023.

**2. టెండరు నం. E-14-సెంట్రల్-BZA-2023** **పని పేరు:** ABS స్కీమ్ క్రింద ఏలూరు, తెనాలి, బాపట్ల మరియు చీరాల స్టేషన్ బిల్డింగ్స్ ఫకేడ్స్ మరియు సర్క్యులేటింగ్ ఏరియాకు ప్రతిపాదిత అభివృద్ధి (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ID: 11.06.53.23.1.55.025 ఆఫ్ 2023-24) **పూర్తి చేయు కాలము:** 09(తొమ్మిది) నెలలు. **టెండరు విలువ:** రూ. 381166509/-, **బయానా:** రూ. 555800/-, **ముగింపు తేది:** 31-10-2023.

**3. టెండరు నం. E-20-నార్త్-BZA-2023** **పని పేరు:** ABS స్కీమ్ క్రింద అనకాపల్లి, యలమంచిలి, తుని, సామర్లకోట, నిడదవోలు, కాకినాడ టౌన్ మరియు అనపర్తి స్టేషన్ బల్డింగ్స్ ఫకేడ్స్ మరియు సర్క్యులేటింగ్ ఏరియాకు ప్రతిపాదిత అభివృద్ధి (అంబ్రెల్లావర్క్ ప్రాజెక్ట్ ID:11.06.53.23.1.55.024 ఆఫ్ 2023 -24). **పూర్తి చేయు కాలము:** 09(తొమ్మిది) నెలలు. **టెండరు విలువ:** రూ. 114479700/-, **బయానా:** రూ. 722400/-, **ముగింపు తేది:** 03-11-2023.

**4. టెండరు నం. E-47-ఈస్ట్-BZA-2023** **పని పేరు:** ABS స్కీమ్ క్రింద భీమవరం టౌన్ మరియు రాయనపాడు స్టేషన్ బిల్డింగ్స్ యొక్క ఫకేడ్స్ మరియు సర్క్యులేటింగ్ ఏరియాకు ప్రతిపాదిత అభివృద్ధి. **పూర్తి చేయు కాలము:** 09(తొమ్మిది) నెలలు. **టెండరు విలువ:** రూ. 27946567.74/-, **బయానా:** రూ. 289700/-, **ముగింపు తేది:** 31-10-2023

**5. టెండరు నం. EPC-01-బ్రిడ్జెస్-BZA-2023** **పని పేరు:** BZA-VSKP సెక్షన్‌లో GVN-KVR స్టేషన్ల మధ్య RJY వద్ద Br.నం.248 కొరకు గోదావరి నదిపై బోస్ట్రింగ్ ఆర్చ్ PSC బ్రిడ్జి యొక్క PSC బాక్స్‌గర్డర్ వద్ద మరొక చివరన మరియు బోస్ట్రింగ్ ఆర్చ్ వద్ద యాంకర్స్ వన్ ఎండ్‌తో 672 నంబర్లు కొత్త హ్యాంగర్ కేబుల్స్ యొక్క సరఫరా, స్థాపన, స్ట్రెస్సింగ్ & పెట్రోలియం వాక్స్ గ్రౌటింగ్, ప్రస్తుతం గల హ్యాంగర్